క్లుప్తంగా

రైతులను ఇబ్బంది పెట్టొద్దు



మండల పరిషత్‌లో సమీక్షా సమావేశం

చొప్పదండి: రైతులను ధాన్యం కొనుగోలు విషయంలో మిల్లర్లు ఇబ్బందులు పెట్టొద్దని ఎంపీపీ చిలుక రవీందర్ కోరారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ఆయిల్ పామ్ సాగుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. వ్యవసాయశాఖ విస్తరణ అధికారులు ధృవీకరించిన ధాన్యం మిల్లర్లు తీసుకోవాలని, తూకంలో హెచ్చుతగ్గులు లేకుండా చూసుకోవాలని సూచించారు. వేసవిలో ఉపాధి కూలీలకు నీడ, తాగునీరు కల్పించాలన్నారు. ఆయిల్‌పామ్ తోటలు సాగు చేయడానికి అవకాశం ఉన్నందున తగు సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ అంబటి రజిత, ఏఎంసీ చైర్మన్ గడ్డం చుక్కరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెల్మ మల్లారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, గుడిపాటి వెంకటరమణారెడ్డి, వ్యవసాయాధికారి వంశీక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి



పనులు పరిశీలిస్తున్న గుర్రం భూమారెడ్డి

చొప్పదండి: పట్టణంలో రూ. 33 కోట్లతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనుల్లో నాణ్యత పాటించాలని మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి అన్నారు. పట్టణంలో రాష్ట్ర రహదారి పక్కన చేపట్టిన డ్రైనేజీ నిర్మాణ పనులను సోమవారం పరిశీలించారు. నాసి రకంగా చేపట్టొద్దని, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులు చేయాలన్నారు. పనులు జరిగే సమయంలో సంబంధిత అధికారులు అందుబాటులో ఉండాలని కోరారు. వెంట మండల పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ జహీరొద్దీన్, తదితరులున్నారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలని తీర్మానం

హుజూరాబాద్: హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేసే చర్యలు చేపట్టాలని మున్సిపల్ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసింది. సోమవారం మున్సిపల్ సమావేశ కార్యాలయంలో చైర్‌పర్సన్ గందె రాధిక అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో అక్రమ భవన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రతి సమావేశంలో డీటీఎఫ్ సభ్యులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలని కోరారు. అదేవిధంగా పట్టణంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేస్తున్న అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకోవాలని, వాటిలో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వకుండా చూడాలని సభ్యులు కోరారు, అనంతరం సమావేశాన్ని వాయిదా వేశారు. సమావేశంలో కమిషనర్ సల్వాది సమ్మయ్య, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కౌన్సిలర్లు, మున్సిపల్ డీఈ ప్రభాకర్, కార్యాలయ మేనేజర్ రాంమోహన్ రాయ్, టౌన్ ప్లానింగ్ అధికారి హెచ్ జ్యోత్స్న, హెల్త్ అసిస్టెంట్ ఎం కిషన్‌రావు పాల్గొనారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ఏర్పాటు చేసిన క్లబ్ సభ్యులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని అంబేడ్కర్ కూడలి వద్ద వాసవివనిత క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా క్లబ్ అధ్యక్షుడు రావికంటి నీలకంఠం మాట్లాడుతూ... వేసవిలో ప్రయాణికులు, స్థానికులు దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అయిత రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్, మాజీ వాసవి క్లబ్ అధ్యక్షుడు గంప సురేందర్, అయిత ప్రవీణ్, గందె సుధాకర్, యాంసాని రమేష్, రావికంటి రవీందర్, అయిత శ్రీనివాస్, అకినపల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా..

- హుజూరాబాద్, జమ్మికుంటలో పూర్తికాని మినీ ట్యాంక్‌బండ్ పనులు
- సుందరీకరణ పనులకు నిధుల కొరత
- వానాకాలంలోపు పూర్తి చేయాలని కోరుతున్న ప్రజలు



మోడల్ చెరువు వద్ద నిర్మించిన మెట్లు



చెరువు కట్టను విస్తరించిన దృశ్యం

హుజూరాబాద్: నీటివనరుల పరిరక్షణ, ప్రజలకు ఆహ్లాదం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నియోజకవర్గంలోని ఒక పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలని సంకల్పించింది. మిషన్‌కాకతీయలో భాగంగా నిధులు కేటాయిస్తూ సాగునీటిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా 2017లో హుజూరాబాద్‌లోని మోడల్ చెరువు, జమ్మికుంటలోని నాయిని చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేసేందుకు పనులు చేపట్టారు. హుజూరాబాద్‌లో సివిల్ పనులు పూర్తి కాగా, సుందరీకరణ పనులు మాత్రం ప్రతి పాదనలతోనే సరిపెట్టారు. జమ్మికుంటలో కూడా నిధుల కొరతతో సుందరీకరణ పనులు చేపట్టలేదు.

నిధుల కేటాయింపులు ఇలా

హుజూరాబాద్‌లోని మోడల్ చెరువుకు ప్రభుత్వం రూ. 2.36 కోట్లు కేటాయించగా 2017 ఫిబ్రవరిలో పనులు చేపట్టారు. సివిల్ పనులు మాత్రం 2019లోనే పూర్తి చేశారు. సుందరీకరణ పనులు మాత్రం ప్రతిపాదనలతోనే సరిపెట్టారు. జమ్మికుంట నాయిని చెరువుకు రూ.6.53 కోట్లు కేటాయించారు. ఇక్కడ కూడా బ్యూటీఫికేషన్ పనులు చేపట్టలేదు.

ప్రతిపాదనల్లోనే సుందరీకరణ పనులు

ప్రజలకు ఆహ్లాదం కలిగించే విధంగా చెరువుల వద్ద మెట్లు, కట్టను విస్తరించడం, కట్టపై విద్యుత్ లైట్లు, రెయిలింగ్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్, ఐలాండ్, బోటింగ్ తదితర వాటితోపాటు సమీపంలో చిల్డ్రన్ పార్కు మాదిరిగా లాన్‌ను ఏర్పాటు చేయాలని అధికార యంత్రాంగం ప్రతిపాదించారు. ఏళ్లు గడుస్తున్నా ఇంకా సుందరీకరణ పనులకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించకపోవడంతో ప్రతిపాదనలకే పరిమితమైంది.

వేసవిలోనైనా పూర్తయ్యేనా..?

మినీ ట్యాంక్‌బండ్ పనులను ప్రభుత్వం వేసవిలోనైనా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పనులు త్వరగా పూర్తి చేస్తే ప్రజల చిరకాల కల నెరవేరుతుంది. అందుకు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయా పట్టణాల ప్రజలు కోరుతున్నారు.

పనులు పూర్తిచేస్తాం



హుజూరాబాద్‌లోని మోడల్ చెరువు వద్ద సుందరీకరణ పనులు చేపట్టేందుకు అవసరమైన నిధుల కోసం త్వరలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు ప్రతిపాదిస్తాం. నిధులు మంజూరైన వెంటనే బ్యూటిఫికేషన్ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.

– గందె రాధిక, మున్సిపల్ చైర్‌పర్సన్, హుజూరాబాద్

భూమిపూజ



భూమిపూజ చేస్తున్న పుల్లాచారి

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని పోతిరెడ్డిపేట గ్రామ నూతన పంచాయతీ భవన నిర్మాణానికి సోమవారం సర్పంచ్ తాటికొండ పుల్లాచారి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చింత శ్రావణ్, పంచాయతీరాజ్ ఏఈ శ్రీకాంత్ రెడ్డి, కాంట్రాక్టర్ రవీందర్‌రావు, పంచాయతీ కార్యదర్శి కవిత, పాలకవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

ఇసుక లారీల అడ్డగింత

కరీంనగర్ రూరల్: కరీంనగర్ మండలం చేగుర్తిలో సోమవారం రైతులు ఇసుక లారీలను అడ్డుకున్నారు. దారి లీజు ముగిసిందని మళ్లీ ఇవ్వలేమంటూ క్వారీ నిర్వాహకులకు తేల్చి చెప్పారు. అనంతరం ప్రజావాణిలో కలెక్టర్ ఆర్వీ కర్ణన్‌కు వినతిపత్రం ఇచ్చారు. ప్రభుత్వం ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులకు అవసరమైన ఇసుకను తరలించేందుకు చేగుర్తి శివారులో స్టాక్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎస్ఎస్ లాజిస్టిక్ సంస్థ లారీలు, టిప్పర్ల రాకపోకలకు అవసరమైన దారిని ఏడాదిపాటు లీజుకు ఇచ్చామని, గడువు ముగిసిందని తెలిపారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్ష కేంద్రాల పరిశీలన



బాలుర హైస్కూల్‌ను పరిశీలిస్తున్న డీఈవో



ప్రోగ్రెస్‌కార్డులు అందిస్తున్న హెచ్ఎం శ్రీనివాస్

హుజూరాబాద్: నేటి నుంచి హుజూరాబాద్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలల్లో ఓపెన్ ఇంటర్, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్ పరీక్షలు కొనసాగనున్నాయి. పరీక్షా కేంద్రాలను జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా కేంద్రాల వద్ద తగిన ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి సూచించారు. వెంట మండల విద్యాధికారి కేతిరి వెంకట నర్సింహారెడ్డి, ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్, తదితరులు ఉన్నారు.

ప్రోగ్రెస్‌కార్డులు పంపిణీ

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం ప్రోగ్రెస్ కార్డులను హెచ్ఎం శ్రీనివాస్ అందజేశారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ఇల్లందకుంట: ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు



రామడుగులో...

ఇల్లందకుంట: అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, ఎకరాకు రూ.30వేల పరిహారం చెల్లించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆరబోసిన వరి ధాన్యాన్ని పరిశీలించారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, నియోజకవర్గకన్వీనర్ మాడగౌతమ్‌రెడ్డి, కంకణాల రవీందర్‌రెడ్డి, కంకణాల సురేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ షఫిఖాన్, రావుల విజయ్‌బాబు, రమేశ్, సమ్మయ్య, సాయిరెడ్డి, శ్రీనివాస్, శివ పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారి

రామడుగు: అకాల వర్షంతో నేలకొరిగిన వరిపంటలను సోమవారం మండల వ్యవసాయాధికారి (ఇన్‌చార్జి) సంజీవరెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా నష్టపోయిన రైతులతో మాట్లాడారు. మండలంలో పంటల నష్టం వివరాలను సేకరించి ప్రభుత్వానికి అందజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఏఈవో అజీజ్, రైతులు పాల్గొన్నారు.


కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు



మాట్లాడుతున్న యాదగిరి శేఖర్‌రావు

రామడుగు: విద్యార్థు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్‌రావు తెలిపారు. మండలంలోని గోపాల్‌రావుపేట శ్రీ ప్రగతి పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి బాగుపడాలంటే ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా చాలా ముఖ్యమని, పిల్లలు నిత్యం చేసే కార్యక్రమాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈసందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాధాక్రిష్ణ, ప్రిన్సిపాల్ వెంకటనారాయణ, కో కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్, మండల ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఎడవెల్లి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఎడవెల్లి పాపిరెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న రావుల రమేశ్

తిమ్మాపూర్: బీఆర్ఎస్ మానకొండూర్ నియోజకవర్గస్థాయి ఆత్మీయ సమ్మేళనాలను విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి సూచించారు. ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామశాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... మంగళవారం మండలంలోని ప్రతి పల్లెలో గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఉదయం ఎనిమిది గంటలకు పార్టీ జెండా ఎగురవేయాలని, అనంతరం ఉదయం పది గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో మానకొండూర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే ఆత్మీయ సమ్మేళనానికి అధిక సంఖ్యలో హాజరుకావాలన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

సుందరీకరణ పనులకు శంకుస్థాపన



దళితరత్న అవార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్: మండలం కేంద్రంలోని ఊరచెరువు సుందరీకరణ పనులకు సోమవారం ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, సుడాచైర్మన్ జీవీఆర్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రూ.2కోట్ల సుడా నిధులతో చేపట్టే పనులతో రాబోయే కొద్ది రోజుల్లో చెరువు పర్యాటక కేంద్రంగా మారబోతుందన్నారు. చెరువు సమీపంలో రూ.25 లక్షలతో ఫిష్‌మార్కెట్ ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ శేఖర్, బస్వరాజు సారయ్య, సర్పంచ్ పృథ్వీరాజ్, కమిషనర్ సేవా ఇస్లావత్, బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

దళితరత్న అవార్డులు పంపిణీ

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్, కల్వల గ్రామాల సర్పంచులు కొండ్ర రాజయ్య, దాసారపు భద్రయ్య, ముత్తారం గ్రామానికి చెందిన కనకం శంకర్‌కు సోమవారం క్యాంపు కార్యాలయంలో దళితరత్న అవార్డులను ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అందజేశారు. అనంతరం ముగ్గురిని అభినందించారు.


రాష్ట్రంలో అన్నికులాలకు సమ ప్రాధాన్యం



దప్పులు పంపిణీ చేస్తున్న పొన్నం అనిల్ గౌడ్

తిమ్మాపూర్: రాష్ట్రంలో అన్ని కులాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సమ ప్రాధాన్యం ఇస్తున్నారని, కులవృత్తులకు ప్రోత్సాహం లభిస్తోందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మన్నెంపల్లి ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్ అన్నారు. కులవృత్తులను ప్రోత్సహించడంలో భాగంగా గ్రామానికి చెందిన కళాకారులకు అనిల్‌గౌడ్ సోమవారం సొంత ఖర్చులతో దప్పులు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల,మతాలకు అతీతంగా పాలన సాగిస్తోందని, సంక్షేమ ఫలాలు అందరికీ సమానంగా అందేలా చర్యలు తీసుకుంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మరోమారు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకరయ్య, గంగాధర్, మల్లేశం, వెంకటయ్య, తిరుపతి రెడ్డి, కొమురయ్య, కిశోర్, సంపత్, సదయ్య, బాలయ్య, దామోదర రావు, శ్రీనివాస్, రామస్వామి, చంద్రమౌళి, శ్రీనివాస్, నరసింహస్వామి, లక్ష్మయ్య, శ్రీకాంత్, సంపత్, స్వామి, పోచమల్లు పాల్గొన్నారు.

కంటివెలుగు శిబిరాల సందర్శన



ఇల్లందకుంట: కళ్లద్దాలు అందిస్తున్న చందు

ఇల్లందకుంట: మండలంలోని సీతంపేట, గడ్డివానిపల్లి, టేకుర్తి గ్రామాల్లోని కంటి వెలుగు శిబిరాలను హుజూరాబాద్ డిప్యూటీ డీఎంహెచ్‌వో చందు సోమవారం సందర్శించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సాజిత్‌హుస్సేన్, జలేందర్, డా. దివిజ, రవీంద్రనాథ్, రవికిరణ్, అరుణ, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గంగాధర: మండలంలోని గట్టుభూత్కూరు గ్రామంలో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ కంకణాల విజయేందర్‌రెడ్డి ప్రారంభించారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు రాజగోపాల్ రెడ్డి పాలకవర్గ సభ్యులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ఇల్లందకుంట: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ పావని

మానకొండూర్: రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండలంలోని వివిధ గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కేంద్రాలలో మద్దతు ధరకు వడ్లను అమ్ముకోవాలన్నారు. పలుగ్రామాలలో పర్యటించి కల్యాణలక్ష్మి, సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను లబ్ధిదారుల ఇంటికివెళ్లి అందచేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసి శేఖర్, సొసైటీ అధ్యక్షులు నల్ల గోవిందరెడ్డి, కసిరెడ్డి లతప్రభాకర్‌రెడ్డి, వైస్ఎంపీపి మధుసూదన్ రెడ్డి, పంజాల శ్రీనివాస్‌గౌడ్, మల్ల నగేష్, పొరునంది కిషన్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరి, బొమ్మనపల్లి, ఉల్లంపల్లి, చిన్నముల్కనూర్, రేకొండ, సీతారాంపూర్ గ్రామాల్లో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ జంగ వెంకట్‌రమణారెడ్డి ప్రారంభించారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకే తరలించి విక్రయించాలన్నారు. మండలపరిషత్ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, మార్కెట్‌కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజితకృష్ణమాచారి, సర్పంచ్‌లు శ్రీమూర్తి రమేశ్, కానుగంటి భూంరెడ్డి, చెప్యాల మమత, పిట్టల రజిత, గోలిబాపురెడ్డి, ముప్పిడి వెంకటనర్సింహారెడ్డి, రైతు సమన్వయసమితి జిల్లా కమిటీ సభ్యుడు సాంబారి కొంరయ్య, ఎంపీటీసీలు మిట్టపెల్లి మల్లేశం, మెడబోయిన తిరుపతి, తదితరులు పాల్గొన్నారు. చిగురుమామిడి టీసెర్ప్ ఐకేపీ ఆధ్వర్యంలో ఇందుర్తి, బొమ్మనపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రారంభించారు. ఐకేపీ సీసీలు గంప సంపత్, వెంకటమల్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని తాడికల్ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను విండో చైర్మన్ మధుకర్‌రెడ్డి ప్రారంభించారు. కేశవపట్నం వ్యవసాయమార్కెట్, తాడికల్, ఏరడపల్లి ,అంబాల్‌పూర్, ఇప్పలపల్లి, ముత్తారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను సర్పంచ్‌లతో కలిసి ప్రారంబించారు.

తిమ్మాపూర్: మండలంలోని ఇందిరానగర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ కాటిక వినోద ప్రారంభించారు. కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, నుస్తులాపూర్ సర్పంచ్ రావులరమేష్, ఎంపీటీసీ కొత్త తిరుపతిరెడ్డి, వార్డుసభ్యులు. ప్రజాప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు.

ఇల్లందకుంట మండలంలో...

ఇల్లందకుంట: మండలంలోని భోగంపాడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ సరిగొమ్ముల పావని ప్రారంభించారు. మద్దతు ధర పొందడానికి కేంద్రాలలోనే రైతులు ధాన్యం విక్రయించుకోవాలని సూచించారు. సర్పంచ్ జిల్లెలతిరుపతిరెడ్డి, ఎక్కటి సంజీవరెడ్డి, రణధీర్,నవీన్,రాజు,హరీష్,శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామంలో జూపాక పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ రజిత,మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సదానందం, సింగిల్ విండో డైరెక్టర్లు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.


రామడుగు మండలంలో...

రామడుగు: మండలంలోని వెలిచాల గ్రామంలో ప్రాథమిక సహకారం సంఘం రామడుగు ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ వీర్ల సరోజనప్రభాకర్‌రావు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు కమిటీ సభ్యులు వీర్ల సంజీవరావు, ఉపసర్పంచ్ పూదరి వెంకటేష్, డైరెక్టర్ మల్లయ్య, పెరుమాండ్ల శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి


ఇల్లందకుంట: మండల పరిధిలో ప్రారంభించిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు సోమవారం సందర్శించారు. రైతాంగానికి ఎలాంటి ఇబ్బంది రాకుండా నీడ, మంచినీటి సౌకర్యం కల్పించాలని, గన్నీ సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీకాంత్, కొత్తూరి మల్లయ్య ,రవీందర్,హరీష్, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ మేళా




రామడుగు: మండలంలోని కొక్కెరకుంట, చిప్పకుర్తి గ్రామాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రీస్కూల్ మేళా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన డీడబ్ల్యూవో సబిత మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో చదివిన పిల్లలు చురుగ్గా ఉంటున్నారని పేర్కొన్నారు. గంగాధర ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కస్తూరి, సూపర్‌వైజర్లు సుధారాణి, జయప్రద, సర్పంచ్ అభిషేక్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది, తల్లులు పాల్గొన్నారు.

జంగపల్లిలో అక్షరాభ్యాసం



గన్నేరువరం: మండలంలోని జంగపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అటికం శారద మాట్లాడుతూ.. పిల్లలు, తల్లులు, గర్భిణులు అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికాహారం క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మల్లికార్జున్, అంగన్‌వాడీ టీచర్లు అటికం రజిత, బొజ్జ సరోజన పాల్గొన్నారు.

విద్యార్థులకు వీడ్కోలు



రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో సోమవారం వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నాలుగో తరగతి విద్యార్థులు, ఐదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బోనాల రవీందర్, సర్పంచ్ రమేష్, ఎస్ఎంసీ చైర్మన్ గఫూర్, ఎంపీటీసీ వంచ మహేందర్‌రెడ్డి, టీచర్లు పాల్గొన్నారు.